

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


# అన్నదాత సుఖీభవ

- పీఎం కిసాన్ రెండో విడత ప్రారంభం - ఏపీలో సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్ వన్

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





**తోటపల్లి గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడతలో కేంద్రం రూ.2 వేలు, రాష్ట్రం రూ.5 వేలు గా రైతుల ఖాతాల్లోకి రూ. 3135 కోట్లు జమవుతున్నాయని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 28 వేల మంది రైతులకు రూ. 19.57 కోట్లు అందుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని, గత ప్రభుత్వంలో మూడు విడతల్లో ఇచ్చిన రూ.13,500 కంటే ఎక్కువగా రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇచ్చామని గుర్తు చేశారు. మరో రూ.6 వేలను మూడో విడతలో ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో మునుపటి ప్రభుత్వంతో పోల్చితే కూటమి పాలనలో నాలుగేళ్లకు అదనంగా రూ.12,088 కోట్లు రైతులకు అందుతాయని పేర్కొన్నారు. సంక్షేమంలో ఏపీ దేశంలో అగ్రగామి వృద్ధులు, వితంతువులకు ఇవ్వబడుతున్న రూ.4 వేల పింఛన్ దేశంలో ఎక్కడా లేదని, ఎన్టీఆర్ భరోసా కింద ఏపీ ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాన్ని ప్రతి బిడ్డకు విస్తరించడం వంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వ హైలైట్స్‌గా పేర్కొన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు అసత్యాలని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సోమిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 6343 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.037 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 200, ఎన్‌ఎఫ్‌సికి 150, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.040 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# సహకార బ్యాంకులు రైతులకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే







**బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త** సహకార బ్యాంకులు రైతులకు అండగా నిలవాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకులో నిర్వహించిన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కో ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో రాష్ట్రంలో బుచ్చిరెడ్డిపాళెంలోని వవ్వేరు బ్యాంకు అగ్రస్దానంలో ఉందని ఆమె ప్రశంసించారు.గత ప్రభుత్వ పాలనలో వవ్వేరు బ్యాంకు నిర్వహణ అస్తవ్యస్తంగా మార్చి వేశారని. ప్రస్తుతం ఈ బ్యాంకు అభివృద్ధిని కాంక్షించి దొడ్ల విజయలక్ష్మీని బ్యాంకు చైర్మన్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. వవ్వేరు బ్యాంకు 145 కోట్లా 27 లక్షలు టర్నవర్ సాధించడం అభినందనీయమని అన్నారు. ధాన్యం అరబెట్టుకునే కల్లాలు, నిల్వ చేసుకునే గోదాములు లేక రైతులు నష్టపోతున్నారని రైతుల ప్రయెజనాలను దృష్టిలో ఉంచుకొని కల్లాలు,గోదాములు నిర్మించేందుకు సహకార బ్యాంకులు ముందుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. మినగల్లు,పెనుబల్లి వద్ద ప్రభుత్వ భూములన్నాయని ప్రజా దర్బార్ సందర్భంగా రైతులు తన దృష్టికి తెచ్చిన విషయాన్ని ఆమె తెలిపారు. చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎకరాకి 3 బస్తాలు యూరియా అందించేలా యూరి యా కార్డులను అందజేసిందని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా పూడిక తీయని సాగునీటి కాలువలు విపిఆర్ పౌండేషన్ ద్వారా స్టిల్ క్లియరెన్స్ చేపట్టిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు . సాగునీటి కాలువల పూడిక తీయ్యాలంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రెండో వ కారుకి గురించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం లోని వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు చైర్మన్‌గా ఏటూరు శివరామకృష్ణారెడ్డి ఇద్దరు బ్యాంకులను అభివృద్ధి చేస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేం ద్రమెడి, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంగాన్ని ఆమె బ్యాంకు సమావేశ మందిరంలో అధికారులు, నాయకులతో కలిసి స్కీన్‌పైన తిలకించారు, ఈకార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి గుర్రప్ప, మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, జిల్లా సహకార ఆడిటర్ అధికారి కాటసాని తిరుపతిరెడ్డి, విభాగేయ సహకార కోశాదికారి పోలిశెట్టి రాజశేఖర్, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, గౌరవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మున్సిఫల్ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, బ్యాంకు సిఇఒ మన్నారపు శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం రూలర్ బ్యాంకు చైర్మన్ సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రేబాల నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, అగ్రికల్చర్ ఏడి అనిత, నాయకులు వింజం రామానాయుడు,దొడ్ల కోదండ రామిరెడ్డి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా, నారసింహారెడ్డి, బత్తల హరికృష్ణా, కౌన్సిరల్ రాచూరు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మొగళ్లూరు వెంకట శేషయ్య, బిజెపి నాయకులు చేవూరు వినయ్‌నారాయణ, కాసా శ్రీనివాసులు, రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, వవ్వేరు బ్యాంకు డైరక్టర్ మద్దిసాని మాల్యాద్రి, కోవూరు పద్మ, బ్యాంకు సిబ్బంది పాల్గోన్నారు.

# అనారోగ్యవంతుడికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆర్థిక సహాయం



**బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని 18 వవార్డులో పేక్ మసూద్ అనే యువకుడు అనారోగ్యం బాగులేక వైద్యం చేయించుకోలేక బాధపడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎంత అవసరం అవుతుందని విచారించి ఒక్క లక్షా 50 వేల రూపాయాలు తన సొంత నిధులు టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండ రామిరెడ్డి ద్వారా బాధితులకు అందజేశారు.ఈ సందర్బంగా మసూద్ కుటుంబసభ్యులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, దొడ్ల కోదండరామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బుచ్చి ఫైర్ స్టేషన్ వల్ల మూడు మండలాలకు మేలు

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త** 12 సంవత్సరాల క్రితం మంజూరు అయిన ఫైర్‌స్టేషన్ బుచ్చిరెడ్డిపాళెంలో రూపదాల్చికపోగా ఈవిషయాన్ని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ, సంబందిత శాఖ అధికారులు నా దృష్టికి తీసుకొని రాగా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి అనుమతులు తెచ్చానని కోవూరు శాసనసభ్యులు రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మలిదేవి బద్దున ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్దాపన చేసిన సందర్బంగా ఆమె మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో ఫైర్‌స్టేషన్ మంజూరు చేయడం వల్ల మూడు మండలాలకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఇక పైన ఈ మండలాల వారు ఆత్మకూరు, నెల్లూరుకి పోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఫైర్‌స్టేషన్‌కి 2 కోట్లా 50 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఫైర్‌స్టేషన్ నిర్మాణం త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఆమె సంబందిత అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు ఫైర్ స్టేషన్ విషయం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగానే స్పందించినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, గౌరవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు జగదీష్ మున్సిఫల్ కమీషనర్ డి.బాలకృష్ణ, జిల్లా ఫైర్ ఆపీసర్ వి.శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆపీసర్ పి .శ్రీనాద్‌రెడ్డి, మర్రిపాడు,ఆత్మకూరు, రావూరు,కందుకూరు ఫైర్ ఆఫీసర్లు సిహెచ్ రఘునాదరెడ్డి, బాలాజి గురుప్రసాద్, వి.కుప్పయ్య, బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి చంద్రమౌళి,మున్సిఫల్ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, బ్యాంకు సిఇఒ మన్నారపు శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం రూలర్ బ్యాంకు చైర్మన్ సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రేబాల నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, అగ్రికల్చర్ ఏడి అనిత, నాయకులు వింజం రామానాయుడు,దొడ్ల కోదండరామిరెడ్డి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా, నారసింహారెడ్డి, బత్తల హరికృష్ణా, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి ,కౌన్సిరల్ రాచూరు సత్య నారాయణ, సీనియర్ నాయకులు మొగళ్లూరు వెంకట శేషయ్య, బిజెపి నాయకులు చేవూరు వినయ్‌నారాయణ, కాసా శ్రీనివాసులు, రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, సీనియర్ బిజెపి నాయకులు గంజం పెంచలప్రసాద్, జనసేన నాయకులు మాదవ్, హాస్పటల్ డైరక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం







**ఆత్మకూరు, నవంబరు 19, ప్రభాతవార్త :** ఆత్మకూరులో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం.సత్యవతి అధ్యక్షతన జిల్లాస్థాయి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్2025-26 సంవత్సరానికి సంబంధించి 2వ విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో బుధవారం స్థానిక శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో నిర్వనిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడినడ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 46.22లక్షల మంది రైతులకు 3,077 కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమచేశారని, జిల్లా స్థాయిలో 1,95,866 మంది రైతులకు 130.20 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 34,223 మంది రైతులకు 22.95కోట్లు మంది లబ్ధిపొందారన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటూ ఎన్నికల హామీ మేరకు 2వ విడత కూడా అన్నదాత సుఖీభవ నిధులను సిఎం జమ చేశారన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకఉ మనమందరం తోడుగా ఉండాలన్నారు.

❖ సోమశిల హైలెవల్ కెనాల్, ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏరత్పటుకు ఎంపి వేమిరఎడ్డితో కలిసి కృషా చేస్తానన్నారు. ఈరెండు ప్రధాన సమస్యలపై సిఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని సిఎం దృష్టికి తెసుకెళ్ళి వీటి సాధనకు కృషి చేస్తామన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తయితే మర్రిపాడు వరకఉ సోమశిల జలాలతో ఆప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందన్నారు. ఈకాలువద్వారా 90వేల మంది జనాభాకు తాగునీరు, 65వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలను సిఎం చంద్రబాబు నాయుడు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఒక్కో రైతుకు 7వేలు ఇవ్వడం శుభపరిణామమన్నారు. సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి ముందుకు నడిపిస్తున్నారన్నారు. తొలుత అన్నదాత సుఖీభవ , పిఎం కిసాన్‌మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# నెల్లూరులో పంచలోహ కృష్ణుని విగ్రహం చోరి

గంటల వ్యవధిలో నిందితుడి అరెస్ట్, విగ్రహం స్వాధీనం ప్రశంసలందుకున్న సంతపేట పోలీసులు





**నెల్లూరు క్రైమ్, నవంబర్ 19, ప్రభాత వార్త :** పంచలోహ కృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగుడు అపహరించుకుని వెళ్లారు. ఫిర్యాదు అందుకున్న సంతపేట పోలీసులు గంటల వ్యవధిలో నిందితులను అరెస్ట్ చేశారు. బుధవారం రాత్రి సంతపేట పోలీసు స్టేషన్‌లో స్థానిక ఇన్‌స్పెక్టర్ వై.వి సోమయ్య వివరాలను వెల్లడించారు. కామాటివీధిలో సంతాన బాలగోపాల కృష్ణమందిరం ఉంది. వాచ్‌మెన్ అంకయ్య రోజులాగానే బుధవారం ఉదయం ఆలయం గేట్లు తెరచి పనులు చేసుకుంటుండగా గుర్తుతెలియని దుండగుడు లోనికి ప్రవేశించి గర్భగుడిలోని పంచలోహ కృష్ణుని ఉత్సవ విగ్రహం, ఇత్తడి గంటను అపహరించుకుని వెళ్లారు. అర్చన చేసేందుకు ఆలయంకు వచ్చిన పూజారి రఘునందన్ ఈ విషయాన్ని ఆలయ చైర్మన్ సీహెచ్ భాస్కర్‌కు ఫోన్‌లో తెలియజేశారు. దీంతో భాస్కర్ చోరీ ఘటనపై సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వై.వి సోమయ్య కేసు నమోదు చేసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్‌లు ఆధారంగా నిందితుడు కొడవలూరు మండలం నార్తురాజుపాలెంకు చెందిన పాత నేరస్థుడు డి. వెంకయ్యగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా కోటమిట్టకు చెందిన షేక్ షఫికి విగ్రహం విక్రయించినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు షఫిని అదుపులోకి తీసుకుని చోరి సొత్తు స్వాధీనం చేసుకుని నిందితులిద్దరిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.లక్ష వరకు ఉంటుంది. వెంకయ్యపై చీరాల రైల్వే పోలీసుస్టేషన్ పరిధిలో, ఒంగోలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులున్నాయని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సంతపేట సీఐ వైవి సోమయ్య ఇతర సిబ్బందిని టౌన్ ఇన్చార్జి డిఎస్పి గిరిధర్, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావులు ప్రత్యేకంగా అభినందించారు.

# కందుకూరులో అభివృద్ధిపనులకు శంకుస్థాపన



**కందుకూరు నవంబరు 19, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో సుమారు రూ.1.53కోట్ల పనులకు బుధవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. 7 వ వార్డు పరిధిలో శివసాయి పబ్లిక్ స్కూల్ నుంచి వాసవి నగర్ కల్వర్టు వరకు రూ.78.5 లక్షలతో కొత్తగా నిర్మించబోతున్న సైడు డ్రెయిన్స్ మరియు అదే ప్రాంతంలో రోడ్డుకు దక్షిణం వైపు 74 లక్షలతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులకు ఆయన శంఖుస్తాపన చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎన్నికల ముందు చంద్రబాబు కందుకూరు పర్యటన సందర్భంగా పట్టణాభివృద్ధికి రూ.50కోట్లుకు హామీ ఇచ్చారన్నారు.ఆయన హామీ మేరకు ఇప్పటికే రూ.20కోట్లు మేర పనులు జరుగుతున్నాయన్నారు. నాణ్యతాప్రమాణాలతో పనులు నిర్వహించాల్సిందిగా ఆయన అధికారులుకు సూచించారు. రోడ్ల విస్తరణలో బాగంగా నష్టపోయిన రోడ్డు మార్జిన్ చిరు వ్యాపారులకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.నెల్లూరులో స్మార్ట్ బజారు ఆదర్శంగా చిన్న చిన్న వ్యాపారాలన్నీ ఒకే చోట ఉండేలా కందుకూరులో సైతం ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ కొర్రపాటి అనూషా,డీఈ ఎస్.గణపతి, తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,కృష్ణారెడ్డి, సీనియర్ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు,చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, మహర్షి శ్రీను, చిలకపాటి మధు, మాదాల మాల్యాద్రి, కంద్రా మాల్యాద్రి, ముచ్చు శ్రీను, ముచ్చు ఓంకారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



**బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త** నాయకులు, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ప్రజా దర్బార్ నిర్వహించాల్సిన పనిలేదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యాక్రమంలో ఆమె ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఇండ్ల స్దలాలు, ఇండ్లు కావాలని పెద్దఎత్తున అర్జీలు రావడం జరిగింది. బుచ్చిరెడ్డిపాళెంలో ఈనెల తొలివిడత 285 మంది లబ్దిదారులకు ఈనెల 25న ఇళ్ళు అందిస్తున్నట్లు తెలిపారు. పక్కా ఇండ్లు, ఇంటి స్దలాల కేటాయింపులో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో అవకతవకలకు పాలుపడితే సహించమని ఆమె అధికారులను హెచ్చరించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఇండ్ల స్దలాలు మంజూరు విషయం తహసిల్దారులు పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ స్దాయి నుండి మండల స్దాయి తెలుగుదేశం పార్టీనాయకులు వారం రోజులు పాటు పేదలకు ఇంటి స్దలం ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం సమయాన్ని కేటాయించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఎంపిడిఒ మంజులమ్మ,తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి , టిడిపి గౌరవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు జగదీష్ మున్సిఫల్ కమీషనర్ డి.బాలకృష్ణ, మోర్ల మురళి బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి చంద్రమౌళి,మున్సిఫల్ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రేబాల నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, అగ్రికల్చర్ ఏడి అనిత, నాయకులు వింజం రామానాయుడు,దొడ్ల కోదండరామిరెడ్డి , మైనార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా, నారసింహారెడ్డి, బత్తల హరికృష్ణా, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి ,కౌన్సిలర్‌రాచూరు సత్యానారాయణ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ శ్రీదేవి, నాయకులు పెంచలయ్య, సీనియర్ నాయకులు మొగళ్లూరు వెంకట శేషయ్య, బిజెపి నాయకులు చేవూరు వినయ్‌నారాయణ, కాసా శ్రీనివాసులు, రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు, సీనియర్ బిజెపి నాయకులు గంజం పెంచలప్రసాద్, జనసేన నాయకులు మాదవ్, హాస్పటల్ డైరక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు రైతులకు పంపిణీ



**కావలి, నవంబర్ 19, ప్రభుత్వ వార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న 21 విడత పిఎం కిసాన్ పథకానికి సంబంధించిన రెండు వేల రూపాయలను సీఎం నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రెండో విడత ఐదు వేల రూపాయల నిధులు బుధవారం విడుదల చేయడం జరిగింది.దీనికి సంబంధించిన కార్యక్రమం కావలి ఏఎంసీ కార్యాలయ ప్రాంగణము నందు కావలి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.కావలి ఏడిఏ సిహెచ్ నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కావలి ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది.అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ రెండు పథకాలకు సంబంధించిన నిధులు అన్నదాతల ఖాతాల్లో ఏడు వేల రూపాయలు జమ చేయడం జరిగింది కావలి నియోజకవర్గం లో 18305 మంది అన్నదాతలకు 11932700 రూపాయలను డిజిటల్ పేమెంట్ ల ద్వారా జమ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు రైతులు,ఏఎంసీ డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు



**చేజర్ల నవంబర్ 19 ప్రభాతవార్త :** చేజర్ల మండలం గ్రంధాలయం శాఖ ఆద్వర్యంలో 38 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్దులకు వ్యాసరచన వకృత్వ పోటీలు బుధవారం నిర్వహించారు. లైబ్రరియన్ కల్పన స్ధానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్దులకు వ్యాసర చన, వకృత్వ పోటీలు సామూహికంగా నిర్వహించారు. ఈ పోటీలలో బాలికలు పాల్గొన్నారు. అనంతరం లైబ్రరియన్ కల్పన మాట్లాడుతు ప్రతి విద్యార్ది గ్ర:దాలయంలో సభ్యత్వాన్ని స్వీకరించి పుస్తకాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్దుల చే గ్రంధాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో నవోదయ విద్యార్థిని ఆత్మహత్య



**మర్రిపాడు, నవంబరు19ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్‌నవోదయ విద్యాలయంలో మంగళవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నవోదయ విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రణీత (14) ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని విద్యాలయ ప్రిన్స్‌పాల్ తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న ప్రణీతను మొదటగా ఆయమ్మ చూసి ప్రిన్స్‌పాల్‌కు చెప్పడంతో ఆమె కావలి మండలం అటవీరాజుపాళెంలో ఉన్న విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం తెలిపారు. వారు హుటాహుటిన విద్యాలయం చేరుకోగా విగతజీవిగా పడి ఉన్న తమ కుమార్తెను చూసి బోరుమన్నారు. బాలిక తండ్రి కొండాపురం ఎంఇఒగా విధులు నిర్వహిస్తూ నవోదయ విద్యాలయంలో బాలికను చదివిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యాలయ సిబ్బంది ఆత్మహత్య అని చెబుతున్నప్పటికీ సంఘటనా స్థలంలో పరిస్థితి వేరుగా ఉందన్నారు. అందనంత ఎత్తులో ఉన్న ఫ్యాన్‌కు వైరు బిగించి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ ఘటనపై విద్యార్థిని తండ్రి, కొండాపురం ఎంఇఒ రవికుమార్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. తన కుమార్తె ఇటువంటి పనులకు పాల్పడే వ్యక్తి కాదని, చదువులోను, క్రీడల్లోను బాగా రాణిస్తుందని ఐపిఎస్ చదవాలనే లక్ష్యంతో తాను కష్టపడి చదువుకుంటుందన్నారు. విద్యాలయంలో అసలేం జరిగిందో తెలియాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల పట్ల ప్రిన్స్‌పాల్ అసభ్యకరంగా ప్రవర్తించేదని తమ పిల్లలు తరచూ తమకు ఫోన్లు చేసి చెప్పేవారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నవోదయ విద్యాలయం లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. తల్లిదండ్రులు ఆంధ్ర విద్యార్థి సంఘం , పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మర్రిపాడులో గ్రంథాలయ వారోత్సవాలు



**మర్రిపాడు, నవంబరు19ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడు గ్రంథాలయంలో బుధవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని పద్మలత, మహిళా ఉపాధ్యాయినులు పూలమాలల అలంకరణ చేసి స్మరించుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఇందిరాగాంధీ జీవిత విశేషాలు ప్రధానిగా దేశప్రజలకు ముఖ్యంగా బడుగు , బలహీన వర్గాల వారికి ఆమె చేసిన సేవలు కృషిని విద్యార్థులకు వివరించారు. వారోత్సవాల్లో మహిళా దినోత్సవ సందర్భంగా హెచ్‌ఎం పద్మలత గ్రంథాలయ శాఖ తరపున సన్మానించారు. అనంతరం వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేసి వారోత్సవాల ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈసందర్భంగా గ్రంథాల అధికారి ఆధ్వర్యంలో కెజిబివి జడ్పీ హైస్కూల్ 6,7 తరగతుల విద్యార్థులకు పోటీ పరిక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్.నారాయణరావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీపీఆర్ కంటి నేత్రలో 230 మందికి వైద్య సేవలు



**వరికుంటపాడు, నవంబర్ 19, ప్రభాతవార్త :** వీపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి నేత్ర వైద్య శిబిరంలో భాగంగా మండలంలోని కాంచెరువు, గువ్వాడి గ్రామాల్లో 230 మందికి వైద్య సేవలు అందించారు. కాంచెరువు గ్రామ టీడీపీ నాయకులు పులివర్తి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మహిళలు, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొని, వైద్య సేవలను పొందారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోడులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై కొండ బిట్రగుంట వార్షికబ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులు

**బిట్రగుంట నవంబర్ 19 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి కి ప్రతి ఏడాది జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు ఇకపైనుంచి ఐదు రోజులకు బదులు తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో తొమ్మిది రోజులు నిర్వహించాలని దేవాదాయ శాఖాధికారులు నిర్ణయించారు. దీనిపైన ఉన్నతదికారుల అనుమతికూడా లభించింది. అయితే గతంలో లాగే పౌర్ణమి రోజు కల్యాణ ఉత్సవం, రథోత్సవం యధావిధిగా నిర్వహించడం జరుగుతుంది అని వాటిలో ఎలాంటి మార్పు ఉండబోదన్నారు. ఈ వార్షికోత్సవాల మార్పు వచ్చే ఏడాది నుండి అమలు చేయనున్నట్లు ఆలయ ఈఓ ఆరవ రాధాకృష్ణ తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ రైతులకు మరో పండగ అన్నదాత సుఖీభవ

– బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల



**కావలి, నవంబర్ 19, ప్రభుత్వవార్త:** ఆంధ్రప్రదేశ్ రైతులకు మరో పండుగ అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ అని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు తెలియజేశారు.బిజెపి పట్టణ కార్యాలయంలో బుధవారం కంచర్ల మురళీకృష్ణ నాయుడు మాట్లాడారు భారత ప్రధాని నరేంద్ర మోడీ 21 విడత పిఎం కిసాన్ రెండు వేల రూపాయలను కోయంబత్తూర్ లో విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రెండో విడత నిధులు ఐదు వేల రూపాయల నిధులు విడుదల చేయటం జరిగిందన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్నదాతల ఖాతాల్లో ఏడు వేల రూపాయలు జమ చేయడం జరిగింద న్నారు .అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యంగా రాష్ట్రంలో 46,85,838 రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం 21వ విడత 972 కోట్ల రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం 2342.92 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ కానీ రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు గానీ రైతు పక్షపాతిగా పనిచేస్తూ రైతాంగానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయన్నారు. రైతులకు వివిధ రకాల యంత్ర సామాగ్రిని,ఎరువులను ,పశువుల దానాలు రైతులకి సబ్సిడీ కింద అందించి అటు పశుపోషణకు మరియు రైతాంగం అధిక దిగుబడి సాధించటానికి రైతులు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతాంగం నష్టపోకుండా పసల్ బీమా ఈ క్రాప్ ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయన్నారు.రైతాంగం యొక్క అభివృద్ధి దేశ అభివృద్ధి గా భావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు తీసుకుపోతున్నాయని తెలియజేశారు. అనంతరం బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు,జిల్లా టెలికం బోర్డ్ సభ్యులు కుట్టు పోయిన బ్రహ్మానందం మాట్లాడారు రైతాంగం యొక్క ప్రయోజనాలే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రైతాంగాన్ని అన్ని విధాల కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాకేష్,పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు వితరణ



**కావలి, నవంబర్19, ప్రభాతవార్త:**కావలి పట్టణం నివాసులు కోట గీత వారి పుట్టినరోజును పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థా పక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా తుఫాన్ నగర్లోని పేదలకు బుధవారం దుప్పట్లు వితరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడారు తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు వితరణ చేయించిన దాత కోట గీతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలియజేశారు.గీత గత నాలుగు సంవత్సరాలుగా వారి ఇంట్లో జరిగే శుభ కార్యాల సమయంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు అన్నదానాలు నిర్వహిస్తూ అనేక మందికి ఆకలి తీర్చిన గొప్ప సేవాతత్పరులని తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కొడవలూరు, నవంబర్ 19 ప్రభాతవార్త:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని లైబ్రేరియన్ కె.రాజేశ్వరి పేర్కొన్నారు. కొడవలూరు మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయ జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు ఏర్పాటు చేయడంతో విద్యార్థుల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా హైస్కూల్ విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాయామ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరాగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ధైర్య సహకాలతో జీవించాలి- ఎంపీడీవో నగేష్ కుమారి



**విడవలూరు,నవంబర్ 19 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని ఉన్న గ్రంథాలయంలో మహిళా దినోత్సవం కార్యక్రమం లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఇందిరా గాంధీ, సునీత విలియమ్స్ కల్పనా చావ్లా సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీబాయి వారి స్ఫూర్తితో ధైర్య సాహసాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థుల సేవా పథకం క్యాంపు



**ఇందుకూరుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :** కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సేవా పథకం విద్యార్థులు, వాలంటీర్లు ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ప్రత్యేక క్యాంపు 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కోఆర్డినేటర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి, సేవ ఎగ్జిక్యూటీవ్ కందికట్టు రాజేశ్వరి, సభ్యులు గుంట విజయశ్రీ మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం దయాకర్‌రెడ్డి, నారాయణ పట్టు వస్త్రము, నూలును సమర్పించారు. అనంతరం గాంధీ ఆశ్రమ కోఆర్డినేటర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల పాటు పల్లిపాడు గ్రామంలో, గాంధీ ఆశ్రమంలో మొక్కలు నాటడం నీటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం, పరిసరాల శుభ్రత, వైద్య శిబిరం నిర్వహించి ఉచిత బీపీ, షుగర్ టెస్టులను నిర్వహించి మందులు పంపిణీ చేయడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. వారందరికి గాంధీ ఆశ్రమం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పల్లిపాడు గ్రామ సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ అప్రిసియేషన్ లెటర్‌ను ఇవ్వడం జరిగింది. అనంతరం ఆశ్రమ సేవా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కందికట్టు రాజేశ్వరి, కమిటీ సభ్యులు గణేశం దయాకర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులందరూ కలిసి గాంధీ ఆశ్రమ అప్రిసియేషన్ లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పినాకిని సత్యాగ్రహం గాంధీ ఆశ్రమ కోఆర్డినేటర్ గుణపాటి ప్రసాద్‌రెడ్డి, పల్లిపాడు సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, గాంధీ ఆశ్రమ సేవ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కందికట్టు రాజేశ్వరి, ఆశ్రమ కమిటీ సభ్యులు గంట విజయశ్రీ, నారాయణ, గాంధీ ఆశ్రమ మేనేజర్ మనోజ్, కృష్ణ చైతన్య, ఉద్యోగి రామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ఓ వ్యక్తికి జీవితాన్ని ప్రసాదిస్తుంది




**నెల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ కమిటీ సభ్యులు న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆయన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 55వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం ఒక పూట ఆకలిని తీరిస్తే, రక్తదానం ఒక వ్యక్తికి జీవితాన్ని ప్రసాదిస్తుందన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న సందర్భాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలి రక్తం కొరత ఏర్పడుతుందని రక్తదాతలు దీన్ని దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఏడాదిలో మూడు నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ చెమర్తి జనార్ధన్‌రాజు, ఎంసీ బ్లడ్ బ్యాంకు కోఆర్డినేటర్ మేనేజింగ్ కమిటీ సభ్యులు భయ్యా ప్రసాద్, ట్రెజరర్ సురేష్ జైన్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం చేపట్టాలంటు ఎమ్మెల్యేకి వినతి



**కలువాయి నవంబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని కెసి గోపవరంలో తేలికపాటి వర్షాలకు సైతం నాలుగు గ్రామాల ప్రజలకు రాకపోకలు కొనసాగించే వంతెన నిర్మాణాన్ని చేపటాలంటు జనసేన పార్టీ మండలాధ్యక్షులు మనోహర్ ,వీర మహిళ ప్రవల్లికా, నరేష్, దావూ ద్‌బాషా రవిచంద్రలు,బుధవారం,వెంకటగిరి శాస నస భ్యులు కురుగొండ్ల రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. అన్నదాత సుఖిభవ పథకం కార్య క్రమంపై గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి కేసి గోపవరం గ్రామ సమస్యను తెలియజేస్తు ఈ సందర్భంగా ఆయ నకు వినతి పత్రాన్ని అందజేశారు.

## వేదగిరి క్షేత్రంని దర్శించుకున్న ఉడుపి ఈషాప్రియ తీర్థ స్వామీజీ



**నెల్లూరు రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలసి ఉన్న పవిత్ర వేదగిరి క్షేత్రం శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో బుధవారం(ఉడుపి శ్రీ ఆడమారు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఈషాప్రియ తీర్థ స్వామీజీ విచ్చేసి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, అర్చక స్వాములు మాధవగిరి వెంకట కృష్ణమాచార్యులు, మాధవగిరి రాఘవాచార్యులు వేదమంత్రోచ్ఛరణతో, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. తదుపరి ప్రసంగంలో ఈషాప్రియ తీర్థ స్వామీజీ మాట్లాడుతూ– గత సంవత్సరం చాతుర్మాస వ్రతానంతరం ఒక సారి ఇక్కడికి వచ్చినట్లు, ఈ పర్యాయంలో కూడా బద్రీనాథ్‌లో చాతుర్మాస వ్రతం పూర్తి చేసుకుని ఉడుపికి తిరుగు ప్రయాణంలో వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భక్తుల కొంగు బంగారంగా, శాంత స్వరూపుడైన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహుడు అందరికి అనుగ్రహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకుడు మాధవగిరి భాస్కరాచార్యులు, అర్యక స్వాములు మాధవగిరి రాఘవాచార్యులు, మాధవగిరి అప్పలాచార్యులు, మాధవగిరి వెంకట కృష్ణమాచార్యులు, ఉడుపి స్వామివారి శిష్యబృందం, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## జెబి డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ ప్రారంభం



**కావలి, నవంబర్ 19, ప్రభాతవార్త:**జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ క్యాంపును ప్రారంభించడం జరిగింది.కావలి శివార్లలోని పెంకుల్ ఫ్యాక్టరీ ప్రాంతానికి చెందిన గిరిజన కాలనీ లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ పీ.నాగేశ్వరరావు నేతృత్వంలో ప్రారంభించడం జరిగింది.ఈ క్యాంపు వల్ల అక్కడి గ్రామస్తులకు విద్య పట్ల, ప్రాథమికంగా ఆరోగ్యపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడారు విద్యార్థులు చదువుకునే దశ నుంచే సామాజిక సేవా తత్పరతను అలవరు చుకోవాలని అప్పుడే సమగ్ర మానవుడిగా పరిణితి చెందుతాడని తెలియజేశారు. అనంతరం ముఖ్య వక్తగా కళాశాల విశ్రాంత చరిత్ర అధ్యాపకులు డాక్టర్ జె.కృష్ణ ప్రసాద్ బాబు విచ్చేసి మార్కుల కొలమానంతోనే విద్యార్థులలో ఏ మార్పు రాదని చదువుతోపాటు సేవా గుణాన్ని కలిగి ఉంటేనే ఆదర్శవంతులుగా ఎదుగుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి,డాక్టర్ జి. రమణారెడ్డి, గ్రామస్తులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాట్లు వేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త : తాను రైతు బిడ్డనేనని తనకి వ్యవసాయం తెలుసునని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రేబాల వద్ద నాట్లు వేస్తున్న మహిళలతో కలిసి బురదలో దిగి నాట్లు వేశారు. ఎమ్మెల్యేతోపాటు మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ కూడా నాట్లు వేసి అందర్ని ఆకర్షించారు. వారితో అగ్రికల్చర్ ఏడి అనిత పలువురు నాట్లు వేశారు. వ్యవసాయం పనులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అందర్ని ఉత్తేజ పరుస్తు నాట్లు నాటారు.ఈకార్యక్రమంలో రేబాల నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ,నాయకులు లఘంతోటి మస్తానయ్య, నాయకులు శ్రీనివాసులురెడ్డి , అగ్రికల్చర్ ఏఒ శ్రీహరి పలువురు రేబాల నాయకులున్నారు.

## బిసి, ఎస్సి సెల్ కార్యవర్గ కమిటీ ఏర్పాటు



**ముత్తుకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :**ముత్తుకూరు మండలంలో టిడిపి అనుసంధానంగా బిసి, ఎస్సి సెల్ కార్యవర్గ సభ్యులను సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంపిక చేసారని మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. బుధవారం మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో తోడుగా ఉండి అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తు పెట్టుకుని ఈ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. బిసి, ఎసి సెల్ విభాగం అధ్యక్షులుగా పల్లికొండ శీనయ్య, ఉపాధ్యక్షులుగా వీరేశం, జనరల్ సెక్రటరీగా వానికల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ప్రలయకావేరి మణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వినుకొండ శ్రీనివాసులు, హరికృష్ణ, సెక్రటరీలు నీళ్ళ ప్రభాకర్, సుంకర వెంకట రమణయ్య, జడపల్లి నాగరాజులను ఎన్నుకున్నారు. అనంతరం వారికి పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణాపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, దండు శ్రీనివాసులు, ముత్యం గౌడు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు



**ముత్తుకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని కృష్ణాపట్నం సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం సొసైటీ ప్రాంగాణంలో అంతర్జాతీయ సహకార సంఘం 72వ అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడం జరుగుతుందని ఎవరూ అపోహాలు పడకూడదని రైతుకి కార్డులు ఇవ్వడం జరిగింది. కార్డు ప్రకారం ఎంత ఇవ్వాలో అంత అందిస్తామని, సొసైటీలో తీసుకున్న అప్పులు కూడా రావాల్సింది ఉందని, ఈ అప్పులు కూడా కడితే సొసైటీని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన అన్నారు. అనంతరం డివిజనల్ కోఆర్డినేటర్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులతో పాటు ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. సహకార సంఘల అభివృద్ధికి ప్రతి ఒక్క రైతు కృషి చేయాలన్నారు. తీసుకున్న రుణాలను వెంటనే చెల్లిస్తే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు. ముందుగా జండాలు ఎగుర వేసారు. ఈ కార్యక్రమంలో మల్లి, రవికుమార్, డైరెక్టర్లు ఊడల మధు, నారాయణ, సహకార సంఘ సిఈఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నేడు టౌన్ ఫీడర్ లో విద్యుత్ సరఫరా కు అంతరాయము

**బిట్రగుంట నవంబర్ 19 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో గురువారం 11 రీజు బోగోలు టౌన్ ఫీడర్ నందు లైన్ ఏబీ స్విచ్ లు ఏర్పాటు చేస్తున్నామని ట్రాన్సకో ఏఈ జడరాయ తెలిపారు. అందువలన బోగోలు టౌన్ పరిధిలో అరవ పాలెం, విశ్వనాథ రావు పేట, ఇబ్రాహీం పేట, బేతనీ పేట, రామస్వామి పాలెం వినియోగ దారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బాల బాలికలకు చేయూత అందించండి పొట్లూరి



**కొడవలూరు, నవంబర్ 19 ప్రభాతవార్త:**ఎంతోమంది గిరిజన బిడ్డలు పేదరికంలో పుట్టి చదువులకు దూరమై వారి జీవితాలు మొగ్గలుగా మిగిలిపోయాయని గిరిజన నాయకుడు పొట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. కొడవలూరు మండలం రామాపురం గ్రామంలో పత్రా సీనమ్మ అనే యువతి డీకే డబ్ల్యూ కాలేజీలో ఇంటర్ చదువుతూ తల్లి అనారోగ్య కారణంతో నిలిచిపోయింది.ఈ సందర్భంగా పొట్లూరి మాట్లాడుతూ పేదరికంలో జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబాలను గిరిజన ఉద్యోగులు జాజి అభివృద్ధికి చేయూత అందించాలని తద్వారా గిరిజన ప్రతి బిడ్డ కి మంచి భవిష్యత్తుకు దారి ఏర్పడుతుందని కోరారు. ఎంతోమంది బాల బాలికలు వారి కుటుంబాల్లో జీవన ఉపాధి లేక హోటల్లో, ప్రొవిజన్ షాపులు, బట్టల షాపుల్లో పనిచేస్తూ చదువులకు దూరమైపోయారని తెలిపారు. పత్రా సీనమ్మ తల్లి ఆరోగ్య పరిస్థితిని గుర్తించి వైద్యం ఏర్పాటు చేయించాలని ఆలోచన కలిగింది. ప్రతి ఒక్కరూ చదువు మానేస్తున్న బాల బాలికలను గుర్తించి వారికి చేయూత అందించాలని కోరారు.

## కండలేరులో 58.02 టీయంసీల నీటిమట్టం



**రాపూరు),నవంబరు19ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయం నాటికి 58.02 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 550 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 590 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 50 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,ల చొప్పున మొత్తం 680 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు కొనసాగుతున్న మద్యాహ్న బిక్ష



**రాపూరు,నవంబరు19ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 35వ రోజైన బుదవారం అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశధీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగా నవాబుపేట గ్రామానికి చెందిన కూంర్ర వెంకటేశ్వర్లు, ధర్మపత్ని సౌజన్య,కూంర్ర పెంచలయ్య, ధర్మపత్ని రాజేశ్వరీ, శ్రీహర్ష, లక్ష్మీ ప్రణతీలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు. స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాముమిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేశారు.

## సమస్యలు పరిష్కరించమంటు ఎమ్మెల్యేకి బిజెపి నేతల వినతి



**బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో వీధిలైట్లు కాలిపోయి చీకటిగా ఉందని దాని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాగే టౌన్‌లో పారిశుద్ధం కూడా మెరుగు పరచాలని బిజెపి అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు,గోళ్ళ నర్సింహులు, ఒబిసి మోర్చ జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర తదితరులు ఎమ్మెల్యేకి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. టీటీడీ పరకామణి కేసు లో పనిచేసిన ఏవీఎస్ఓ సతీష్ కుమార్ అను మానాస్పద మరణం పై సీబీఐ దర్యాప్తు డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో డీఆర్ఓ ఎన్. విజయ కుమార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంక్షేమ సంఘం సభ్యులతో పాటుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విట్టపు లలితారాం యాదవ్, కుమార్ ఎస్ ఎస్ యాదవ్, బుధవరపు బాలాజీ, సోమ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ శిక్షాస్మృతి కింద వర్తిచ్చేటువంటి అన్ని సెక్షన్లు ఈ అనుమానస్పద మృతి విషయంలో నమోదు చేయాలని కోరారు. ఇంతవరకు వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ప్రతినిధి ఎవరు పరామర్శించకపోవడం విచారం వ్యక్తం చేశారు.

## పొదలకూరు సీ.హెచ్.సీలో గైనకాలజీ డాక్టర్‌గా ఇందీవరి



**పొదలకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లో గైనకాలజిస్ట్ డాక్టర్‌గా ఇందీవరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మూడు నెలల క్రితం ఇక్కడ పనిచేస్తున్న గైనకాలజీ డాక్టర్ పద్మావతి అల్లూరికి బదిలీపై వెల్లడంతో అప్పటినుంచి ఇన్చార్జి డాక్టర్లు గైనకాలజీ విభాగంలో సేవలందించారు. పెద్ద సీహెచ్‌సీ సెంటర్ కావడంతో రెగ్యులర్ డాక్టర్ ఉండాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ ఇందీవరి రెగ్యులర్ గైనకాలజిస్ట్ డాక్టర్‌గా విధులో జాయిన్ అయ్యారు. నూతనంగా విధుల్లో చేరిన ఆమెను ఆసుపత్రి సిబ్బంది, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ అభినందనలు తెలిపారు. పొదలకూరు మండల చుట్టుపక్కల ఉన్న మహిళలు గర్భిణీలు బాలింతలుఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రసాద్ తెలిపారు.

## జిల్లాలో 100 మహిళా సహకార సంఘాల డెయిరీల ఏర్పాటు లక్ష్యం



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 19, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో 100 మహిళా సహకార సంఘాల డెయిరీల ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో - ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఓఎస్‌డీ కేవీ.రమణ తెలిపారు. నెల్లూరులోని జిల్లా పశు సంవర్ధకశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా డెయిరీ సహకార సంఘాల నిర్వహణపై కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహిళా డెయిరీ సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగే అవకాశం కలుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏపీ డీడీసీఎఫ్ లిమిటెడ్ ద్వారా 49 భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఆ గ్రామాలన్నింటిలో సహకార సంఘాలు ఏర్పాటు చేసి, వాటిని మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా నిర్వహించాలని జిల్లా సంయుక్త సంచాలకులు కే.రమేష్ నాయక్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాటులో నెల్లూరు జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేసిన జేడీ కే.రమేష్ నాయక్, సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.శశిధర్, డాక్టర్ వివి సాయి చక్రవర్తిని ఆయన అభినందించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ కే.రమేష్ నాయక్ మహిళా డెయిరీ సహకార సంఘాల ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశానికి ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ టి.సోమయ్య, డాక్టర్ నాగమణి హాజరై తమ విలువైన సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శులకు, రైతులకు డెయిరీ మెటీరియల్‌తో పాటు, బైలాస్ అందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 16 మండలాల ఏహెచ్ఏలు, డెయిరీ మహిళా సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నారాయణలో 'వరల్డ్ సివోపిడి డే' సందర్భంగా అవగాహన కార్యక్రమం, ఉచిత ప్యాకేజీ




**నెల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త -వైద్యం :** నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో శ్వాసకోస వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ సివోపిడి డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్వాస సంబంధిత సీఓపీడీ వ్యాధి పొగాకు వాడకం, కాలుష్యం వలన వచ్చే అవకాశం ఉంటుందని, పొగతాగేవారికంటే వారు వదిలిన పొగను పీల్చే వారిపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, అలాగే కాలుష్య వాతావరణంలో పని చేసేవారు మాస్క్ పెట్టుకోవడం లేదా తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చుని తెలిపారు. ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఆకట్టుకునే విధంగా నాటక రూపంలో ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.హరీష్ మాట్లాడుతూ వరల్డ్ సీవోపీడీ సందర్భంగా శ్వాసకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యాకేజీని ప్రారంభించడం జరిగిందని, ఆయాసం ఎక్కువగా ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, అవగాహనతో ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా దీని భారిన పడకుండా ఉండవచ్చనని తెలిపారు. ఒక వేళ ఇప్పటికే సీవోపీడీతో బాధపడుతుంటే వారిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకుని, వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా పరీక్షలు, చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుంచి 3 నెలల పాటు ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుందని, అవుట్ పేషంట్లుగా వచ్చిన వారికి డాక్టర్ కన్సల్టేషన్, రక్త పరీక్షలు(సిబిపి) చెస్ట్ ఎక్స్ రే ఉచితంగా నిర్వహిస్తామని, ఇన్ పేషంట్లుగా చేరిన వారికి అవసరమైన ఊపిరితిత్తుల పరీక్ష, గుండె పరీక్షలు(ఈసీజీ, ఎకో) మూత్రపిండాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని అలాగే డాక్టరు సూచన మేరకు సిటి స్కాన్, డీఎల్‌సీవో పరీక్షలు అవసరమైన యెడల 50 శాతం రాయితీతో అందిస్తామన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నారాయణ హాస్పిటల్ శ్వాసకోస వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ కే.ప్రసన్న పూర్ణ మాట్లాడుతూ సీవోపీడీ వ్యాధి ప్రారంభంలో ఆయాసం మాత్రమే ఉంటుందని, వ్యాధిని నియంత్రించకపోతే క్రమేపి శరీరం మొత్తం వ్యాపించి బరువు తగ్గిపోవడం, డిప్రెషన్ రావడం, అరుగుదల లేకపోవడం, వయస్సుకు తగ్గ పని చేయలేకపోవడం వంటి సమస్యలు వస్తాయని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం అవుతుందన్నారు. ఒక సారిఈ వ్యాధి వస్తే షుగర్, బీపీ, మాదిరిగానే జీవిత కాలం ఉంటుందని, కాబట్టి ప్రజలందరూ దీనిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు. శ్వాసకోస విభాగంలో ప్రారంభించిన ప్యాకేజీ వివరాల కొరకు 9550370299 నంబరును సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్వాసకోస విభాగంలోని వైద్యులు డాక్టర్ కే.కళ్యాణి, డాక్టర్ పి.జ్యోతి, డాక్టర్ రాజేష్‌రెడ్డి, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగ పూడికతీత పనులు



**జలదంకి, నవంబర్19, ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాక బాలన్సింగ్ రిజర్వాయర్ క్రింది బాగాన కావలి కలువ పూడికతీత పనులు శరవేగంగ జరుగుతున్నాయి.గత నాలుగు రోజుల క్రింద పనులను సోమశిల ప్రాజెక్ట్ కమిటి వైస్ చైర్మన్,మాజి చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు,సోమశిల అదికారులు పనులను ప్రారంభించారు.మొత్తం 7 మిషన్‌లను దీనికి ఉపయోగిస్తున్నారు.ప్రస్తుతం గట్టుపల్లి చింతలపాళెం చెరువు, కర్మోలుపాళెం నుంచి గౌరవరం మేజర్‌వరకు సాగుతున్నాయి.పైబాగాన అన్నవరంనుంచి సిబిఆర్ ఔట్‌ఫాల్‌నుంచి కూడ వేగంగ పనిచేపట్టివున్నారు.వీలైనంత త్వరగ పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు అదికారులు చెబుతున్నారు.అన్నదాతలు మాత్రం ఎపుడెపుడా అని వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## ఉదయగిరి జూనియర్ కళాశాలను జిల్లా అధికారులు తనిఖీ



**ఉదయగిరి, నవంబర్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి అల్లూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను నెల్లూరు జిల్లా ఇంటర్ విద్య వృత్తి విద్యాశాఖ అధికారి బీవీ కృష్ణారెడ్డి జిల్లా అకాడమిక్ గైడెన్స్ మానిటరింగ్ ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావుని అడిగి తెలుసుకున్నారు. అర్థవార్షిక పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి, అధ్యాపకులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. కళాశాలలో విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా ఆల్కలైన్ వాటర్ సదుపాయాన్ని కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యాపక సిబ్బంది ప్రిన్సిపాల్‌కి సహకరిస్తున్న తీరును అలాగే అకాడమిక్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నెలలో జరగబోయే పబ్లిక్, ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని అధ్యాపకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారితో పాటు సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు టౌన్ డివిజన్ విద్యుత్ సేవలపై సమీక్షా సమావేశం



**నెల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త - వైద్యం :** విద్యుత్ భవన్‌లోని స్కాడా కార్యాలయంలో నెల్లూరు టౌన్ డివిజన్ ఈఆర్ఓ కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అధికా రులు వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని పూర్తి స్థాయిలో వారికి సరైన జవాదు ఇవ్వాలని వినియోగదారులకు సంతృప్తి కర సేవలు అందించాలని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వ్యవహారంపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగిస్తూ, స్మార్ట్ మీటర్‌ల బిగింపు వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఖర్చు లేదు. మీటర్ బిగింపు సమయంలో ఎటువంటి ఖర్చులు లేదా ఛార్జీలు వసూళ్లు చేయరు. అలాగే, బిల్లులు పెరుగుతాయన్న భావన అసంబద్ధమైనది అని స్పష్టంగా తెలియజేశారు. సెక్షన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్‌లకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, తక్షణమే పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో తరచూ పర్యటిస్తూ, విద్యుత్ లైన్లలో ఉన్న లోపాలనుముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజలపై భవిష్యత్తులో విద్యుత్ ఖర్చు భారం తగ్గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సెక్షన్ ఆఫీస్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది నిర్దేశించిన సమయానికి ఆఫీస్‌కు ఖచ్చితంగా వెళ్లాలని అట్లా రానివారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేను ఆకస్మికంగా విజిట్ చేస్తానని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీ ఇస్తుందని కావున వినియోగదారులు ఈ స్కీంను వినియోగించుకోవాలని కోరారు. ఒక కిలో వాట్‌కు డెవలప్‌మెంట్ ఛార్జీలు 2000 రూపాయలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయలు కడితే సరిపోతుంది. సబ్ స్టేషన్స్‌ను తరచుగా అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని, రికార్డ్స్ పరిశీలించాలని తెలిపారు. విద్యుత్ అంతరాయలు రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా లోఓల్టేజి సమస్య ఉంటే వెంటనే గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్‌కు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అలాగే సంస్థకు రావాల్సిన రెవెన్యూ బకాయిలను వెంటనే రాబట్టాలని సంస్థ ఆర్థిక పురోగతి బాగుంటేనే సంస్థ బాగుంటుంది అని బకాయిలు రాబట్టడం సంస్థ ఉద్యోగులందరి ప్రథమబాధ్యత అని, అధికారులు, సంస్థ ఉద్యోగులు వినియోగదారునికి డిజిటల్ పేమెంట్‌లపై అవగాహన కల్పించాలని తెలిపారు. అడిషనల్ లోడ్‌లను గుర్తించాలని అలాగే ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతుంటే తెలుసుకుని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. 33 కేవీ లైన్స్, 11 కేవీ లైన్స్‌లను నిరంతరం పెట్రోలింగ్ చేయాలని తెలిపారు. చెట్ల కొమ్మలు మన లైన్స్‌కు తగులుతూ ఉంటే గుర్తించి చెట్ల కొమ్మలను తొలగించాలని తెలిపారు. వినియోగదారుల కు మెరుగైన విద్యుత్ సరఫరా ఇవ్వడం మన కర్తవ్యం, లక్ష్యం అని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు ఎం.శ్రీధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు సునీల్, కిరణ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగానికి చెందిన బొబ్బిలి సురేఖ, ఆశాలత, తతదితర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు




**నెల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త -వైద్యం :** జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంధాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఉప గ్రంధపాలకురాలు ఎస్.సునీత అధ్యక్షత వహించారు. ఈ సభలో రిటైర్డ్ గ్రంధపాలకురాలు అమంచెర్ల రేవతి ప్రధానోపన్యాసం చేస్తూ నేటి సమాజంలో మహిళా మణులు అన్ని రంగాలలోనూ పురోగమ ఇస్తున్నారని, ఒకప్పుడు ప్రధమ మహిళా ఐపీఎస్, ప్రధమ మహిళా ఫైలెట్, ప్రధమ మహిళ రైలు డ్రైవర్ అని ప్రత్యేకంగా చెప్పేవారు నేడు వందలాదిగా వేలాదిగా మహిళా మణులు అన్ని రంగాలలోనూ ముందున్నారని, ప్రస్తుతం అన్ని పోటీ పరీక్షలలోనూ మొదటి ర్యాంకులన్నీయు బాలికలే సాధించడం గమనించదగ్గ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ తరగతి విద్యార్థినీ కుమారి, షేక్ సనా మహిళా అభ్యుదయ గురించి మహిళలకు సమాన అవకాశాలు పొందలేక పోతున్న కారణాల గురించి చేసిన ప్రసంగం సభికులకుందరి అలరించింది. సభ అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జాతీయ గ్రంధాలయ వాఓత్సవాల ముగింపు గురువారం రోజు వివిధ విజ్ఞానదాయక పోటీలలో విజేతలైన వారికి అహుతుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయబడుతుందని జిల్లా గ్రంధాలయ కార్యదర్శి కే.కుమార్ రాజా కార్యక్రమంలో ఒక ప్రకటన చేశారు.

## విజ్ఞాన జ్యోతిలు గ్రంధాలయాలు



**వింజమూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :** గ్రంధాలయాలు మారుతున్న సమాజానికి విజ్ఞాన జ్యోతిలుగా క్రాంతినిస్తాయని సర్పంచ్ నల్లగొండ సుజనా పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని శాఖ గ్రంధాల యంలో 58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు, అల్లికల పోటీలను నిర్వహి ంచారు. గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సృజన మద్దూరి రాజగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖు లందరినో వారు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది గ్రంధాలయాలేనని ఆమె తెలిపారు. మనిషి ఎదుగుదలకు మానసిక విజ్ఞానానికి పుస్తకాలే ప్రధమ మూలమని అలాంటి పుస్తకాలను విద్యార్థి దశ నుంచే చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కోమని మహానుభావులు చెప్పినట్లుగా పుస్తకాలకు విలువ ఇచ్చి అందులో ఉన్న జ్ఞానాన్ని మనం అందుకోవాల్సి ఉందన్నారు. గ్రంధాలయాలలో అనంతమైన జ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వాటిని నిత్యం క్రమం తప్పకుండా చదివే అలవటు చేసుకున్నట్లయితే ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. పుస్తకమే మనకు ఒక మంచి నేస్తంగా సత్ప్రవర్తనను అలవారిచే గురువుగా మన జీవితానికి ఒక మంచి లక్ష్యాన్ని అందించే తల్లిగా ఉంటుందని ఆమె తెలిపారు. మహిళలు అనేక విద్యను అలవర్చుకోవాలన్నా చదువు తప్పనిసరిగా ఉండాల్సి ఉందన్నారు. ఏ రంగంలోనైనా చదువుతోపాటుగా మన కళా నైపుణ్యాన్ని వెలిబుచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గులు, అల్లికలు పోటీలలో పాల్గొన్న బాలికలను ఆమె అభినందించారు. అనంతరం మగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. వారికి బహుమతులను వారోత్సవాల ముగింపు రోజున అందజేస్తారని గ్రంధాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయునులు సుమలత, ప్రసన్న కుమారి, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**వింజమూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :** భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శాఖ గ్రంధాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రపంచంలోనే రెండవ మహిళా ప్రధానిగా పేరుపొందారని తెలిపారు. జవహర్‌లాల్ కుమార్తెగా చిన్నతనం నుండి రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ఉక్కు మహిళగా పేరు పొందారని ఆయన తెలిపారు. భారతదేశంలోని పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. భూమిలేని నిరుపేదలకు భూమిని పంచిన ఘనత ఇందిరమ్మకు దక్కుతుందన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గృహ నిర్మాణం చేశారన్నారు. ఎంతో ధైర్య సాహసాలతో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి ప్రజాధరణ చొరవన్న ఏకైక వ్యక్తిగా ఇందిరాగాంధీ గెలిచారన్నారు. గరీబ్ హఠావో దేశ్‌కు బచావో అనే నినాదంతో పాలన సాగించిందని తెలిపారు. 1971లో భారతరత్న అవార్డులు పొందిన తొలి మహిళ ప్రధానిగా చరిత్రలో నిలిచిందన్నారు. దేశ సేవ కోసం ప్రాణాలర్పించిన మహా మాతృమూర్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య, సర్పంచ్ ఎం.సుజనా, ఉపాధ్యాయులు సుమలత, ప్రసన్న కుమారి, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇంటర్‌నేషనల్ మెన్స్ డే వేడుకలు



**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఇంటర్‌నేషనల్ మెన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ తొలిసారిగా పాఠశాల ఆవరణంలో ఇంటర్‌నేషనల్ మెన్స్ డే వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పీఏ రంగబాబు, ధనుంజయ, చంద్రమౌళి, నరేష్‌లను శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య-విద్య అందని ద్రాక్ష



**వింజమూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పచ్చ జెండా ఊపడం పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష గానే చేయడం లాంటిదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామ రాజు పేర్కొన్నారు. బుధవారం వింజమూరు బంగ్లా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేపట్టే కార్యక్రమానికి ఒడిగట్టిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర మొత్తం ప్రజలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రస్తుత ప్రభుత్వ పాలనను తీసుకునే నిర్ణయాలను గట్టిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వమే బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేటీకరణకు పూనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలోని 17 వైద్య కళాశాలలను కొన్నింటిని ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పడం వల్ల వైద్య విద్య నిరుపేదలకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రభుత్వ నిర్వహణలోని వైద్య కళాశాలలు ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఇర్మియా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బేబి సురేఖ, జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవనూరి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ప్రదీప్‌రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్ తిరుపతి నాయుడు, దుత్తలూరు కన్వీనర్ వాసుదేవరెడ్డి, గంగాధర్‌రెడ్డి, మహిళా నాయకురాలు కోటా నాగమణి, నీలం సంజీవరెడ్డి, మద్దూరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, భయపరెడ్డి విజయ కృష్ణారెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, రోడ్డా కొండయ్య, అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మొలక శ్రీనివాసరెడ్డి, అంకినపల్లి నరసింహారెడ్డి, కలిగిరి నాయకులు పోలంపాడు తిరుపాలు , ఇతర వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉక్కు మనిషి ఇందిరా గాంధీ



**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భారతి మాట్లాడుతూ మహిళగా భారతదేశాన్ని ముందంజలో నడపడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. అటువంటి వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పద్మరేఖ, రజిత, ఎస్‌కే సమీరా, సీనియర్ పాఠకులు సత్య నారాయణ, విద్యార్థులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు పాలకవర్గాలతో కలిసి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు , పంచాయతీ కార్యదర్శులతో థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా గ్రామ పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాకుండా చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తరలించి వాటి ద్వారా రైతులకు ఉపయోగపడే ఎరువులను తయారు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంలో మారాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ సర్పంచ్‌లు, పాలకవర్గం, కార్యదర్శులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, రిసోర్స్ పర్సన్‌లు వెంకటేష్, శివలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా సమావేశంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. అంతకుముందు మహాత్మా గాంధీ , అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## మహిళా అభివృద్ధి సాధికారితపై అవగాహన



**రాపూరు, నవంబరు 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని గురుకుల పాఠశాల విద్యార్థినీలకు మహిళా అభివృద్ధి సాధికారితపై అవగాహన కార్యక్రమం బుదవారం స్థానిక గ్రంధాలయాధికారి ఎ.అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గురుకులం ప్రిన్స్‌పాల్ క్రిష్టినా ఆధ్యక్షతన నిర్వహించిన 58వ గ్రంధాలయ వారోత్సవాలలో బాగంగా ఈ సందర్భంగా విద్యార్థినీలకు మహిళల అభివృద్ధి, సాధికారిత, హక్కులు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు వెంకటేశ్వర్లు, గురుకులం ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 45275మంది రైతులఖాతాల్లో రు.31,69,25,000లు జమ



**కలిగిరి,నవంబర్19, ప్రభాతవార్త;** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలోని 45275మంది రైతులఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిదులు రు.31,69,25,000లు జమ చేయనున్నట్లు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు.బుధవారం నియోజకవర్గంలోని కలిగిరి మండలం వెలగ పాడు సచివలయం ప్రాగణంలో వ్యవసాయాధికారులు సమక్షంలో నిదుల చెక్కును విడుదల చేశారు. ఉద యగిరి మండలం4868 మంది రైతుల ఖాతాల్లో రు.3,2778కోట్ల రూపా యలు. కలిగిరి మండలం 8098 మంది రైతుఖాతాల్లో 5.2194ఓట్లరూపాయలు,కొండాపురం మండలంలోని 7393మంది రైతుఖా తాల్లో రు.4.9529కోట్లు. జలదంకి మండలానికి 6935మంది రైతుఖాతాల్లో రు. 4.5681 కోట్ల రూపా యలు. వరికుంటపాడు మండలానికి 5562మంది రైతు ఖాతాల్లో రు.3.8276 కోట్లు,దుత్తలూరు మండల ంలోని 4561మంది రైతు ఖాతాల్లో 3.0165 కోట్లు,వింజమూరు మండలం 4889మంది రైతుఖా తాల్లో3.2481కోట్లురూపాయలు జమ చేయడం జరిగిం దన్నారు. శీతారాంపురం మండలంలోని 2969 రైతుల ఖాతాల్లో రు.2.0773కోట్లు,నిదులు రైతుల ఖాతాల్లో జమకానున్నాయన్నారు.

## రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



**కావలి, నవంబర్ 19, ప్రభాతవార్త:** రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు,విశ్రాంత అధ్యాపకులు ఎం.వి ప్రసాద్రావు తల్లి సుబ్బరత్నమ్మ మొదటి వర్ధంతి సందర్భముగా బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్.కె భాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని సుబ్బరత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో మీకోసం సేవాసంస్థ రాయిపాటి దిలీప్ కుమార్,వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్,ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామా మధుసూదన్ రావు,హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘనిబాష, బిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఎస్.కె. రఫీ అహమ్మద్,సంయుక్త సేవా సంస్థ గంగపట్నం సురేంద్ర,లోకసత్త ఎం. మాలకొండ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,అజిత్ బాబు,ఘంటశాల రామచంద్రయ్య, శర్మ,బాబ్జి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో అదానీ విద్యా మందిర్ విద్యార్థి ఎంపిక



**ముత్తుకూరు, నవంబర్ 19, ప్రభాతవార్త** అదానీ విద్యా మందిర్, విద్యార్థులు ప్రతిభకు, వృత్తి హోదా అడ్డంకులు కావని నిరూపించారు. అదానీ విద్యా మందిర్ విద్యార్థి వి.ఆనంద్ నిరూపించారు. నవంబర్ 15-17 తేదీలలో గుంటూరు జిల్లాలోని వినుకొండలో జరిగిన ఎస్‌జిఎఫ్ స్కూల్ అండర్ 19 కబడ్డీ పోటీలలో గెలిచిన జట్టు నుండి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వి.ఆనంద్ ఎంపికయ్యనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె. శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను గుర్తించి వారి లక్ష్యాలను చేరుకోవడానికి అదానీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## భూసేకరణకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ



**కావలి, నవంబర్ 19, ప్రభాతవార్త:** బిపిసిఎల్ కంపెనీకి సంబంధించిన భూముల కొరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని బుధవారం కావలి రూరల్ మండలం, చెన్నయిపాలెం గ్రామ సచివాలయం వద్ద ఆ గ్రామ రైతులతో నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి మారిటైన్ బోర్డు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ ఎన్. రాజశేఖర్‌తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు సంబంధించిన పలు అభిప్రాయాలను సేకరించడం జరిగింది.రైతులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఎకరాకు 12లక్షల రూపాయలు గిట్టుబాటు కాదని భూములకు గిట్టుబాటు ధర లేకుంటే భూములు ఇవ్వమని రైతులు ముక్తకంఠంతో తెలియజేశారు.గ్రామ ప్రజలకు గ్యారెంటీ ఇస్తేనే భూములు ఇస్తామని తెలియజేశారు. భూములు ఇస్తే ఎన్నో ఇబ్బందులు పడడం జరుగుతుందని పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.గతంలో రామాయపట్నం పోర్టుకు భూములను సేకరించడం జరిగిందని ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని దాన్ని తుంగలో తొక్కడం కూడా జరిగిందని తెలియజేశారు.రైతులు ప్రభుత్వం ఇచ్చిన ధరలకు భూములు ఇవ్వడానికి రైతులు నిరాకరించడం వలన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రవణ్ కుమార్,ఎఏంసి మాజీ ఛైర్మన్ సన్నీ బోయిన ప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచ్ నాగన్న గారి శ్రీనివాసులు, రైతులు ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భాగవతము కల్ప వృక్షం లాంటిది



**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో జ్ఞానరత్న బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ ఆధ్వర్యంలో బుధవారం భాగవతా సప్తాహ కార్యక్రమాలను నిర్వహించారు. మాట్లాడుతూ భాగవత వేదం అనేది కల్ప వృక్షమునకు శిద్ధమైన ఒక ఫలాన్ని అందిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మహాత్ములు చెప్పేటువంటి మంచి విషయాలను పూర్తిగా ఆస్వాదించి అవగాహన చేసుకోవా లన్నారు. మహాత్ముల బోధన సారాన్ని మననం చేసుకుంటూ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. జ్ఞానేంద్రియాలను మహాత్ముల బోధన మార్గంలో ఉంచి బుద్ధి మనస్సు అనే రెండిటితో ఉత్తమ మార్గాన్ని చేరుకోవాలన్నారు. ఆహారం, నిద్ర, భయము అనేవి జంతువులకు మానవులకు సమానంగా ఉన్నాయన్నారు. అయితే మానవులకు జ్ఞానం అనే విశేషమైన సంపదను భగవంతుడు ఇచ్చి ఉన్నాడన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ భాగవతా సప్తాహాలోని పలు విషయాలను భక్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, ఆస్థాన పండితుడు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు

**- స్నేహితులే హత్య చేశారంటున్న కుటుంబ సభ్యులు- పోతిరెడ్డిపాలెంలో ఇదీ సంగతి**



మృతుని (ఫైల్‌ఫోటో)

**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త :** కోవూరు మండలం లక్ష్మీనారాయణపురం సమీపంలో ఉన్న వేగూరు కాలువలో గత నెల 28వ తేది సుమారు 35 సంవత్సరాలు వయస్సు గల పురుషుడు మృతదేహం ఉందని స్థానికుల సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని కోవూరు సీఐ వి.సుధాకర్‌రెడ్డి,ఎస్సై ఖదిర్‌బాషాలు పరిశీలించడం విధితమే.. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. అయితే మృతుడు పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎస్‌కే షాజహాన్ అలియాస్ కండెలరావుగా దర్యాప్తులో తేలింది. తన కొడుకు గత నెల నుంచి కనబడడం లేదని మృతుని తల్లిదండ్రులు కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంలో ఈ మేరకు సీఐ పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతం చేశారు. దర్యాప్తులో అది హత్యగా పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే దీనిపై పోతిరెడ్డిపాలెం గ్రామంలో తన బిడ్డను హత్య చేశారని, చేసిన వారి వివరాలు కూడా పోలీసులకు వారు సమాచారం ఇచ్చారు. దీనిపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టడం జరిగింది. మృతునితో పాటు మరో ముగ్గురు కోవూరులోని బ్రాందీ షాపులో ఫూటుగా మద్యం సేవించి అనంతరం పోతిరెడ్డిపాలెంకు వెళ్తూ ఘర్షణ పడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కండెలరావును హత్య చేసి వేగూరు కాలువలో పడవేశారు. తీరా శవం పూర్తిగా ఉబ్బిపోయి డీకంపోస్ అయిన తర్వాత పోలీసులకు సమాచారం రావడం, వారు దర్యాప్తు చేయడం విధితమే. ఈ మేరకు దీనిని హత్య కేసుగా పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## వెలిగోండలలో అటవీశాఖ ముమ్మరంగా కూబింగ్



**రావూరు, నవంబరు19ప్రబాతవార్త** నెల్లూరు..కడప జిల్లాల సరిహద్దులైన వెలిగోండలలో బుదవారం జిల్లా అటవీశాఖాధికారులు బుదవారం ముమ్మరంగా కూబింగ్ నిర్వహించారు. అటవీ ప్రాంతంలో వున్న ఎర్రచందనం చెట్లను కాపాడటమే లక్ష్యంగా అడవులలో ముమ్మరంగా కూబింగ్ నిర్వహించారు. ఎక్కడైన అక్రమంగా ఎర్రచందనం చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీశాఖాధికారులు తెలిపారు. ఈకూబింగ్‌లో గోనుపల్లి డిప్యూటీరేంజ్ అధికారి మురళీ, బీట్ ఆఫీసర్లు ఫరీద్, ప్రవీణ్, బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులున్నారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడతలో రాపూరు టిడిపి నేతలు



**రావూరు, నవంబరు19ప్రబాతవార్త** రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలో భాగంగా రెండవ విడత అన్నదాత సుఖీభవ నగదు జమ కార్యక్రమం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆధ్యక్షతన కలువాయిలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు రాపూరు మండల క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ సమావేశానికి హాజరైనారు.

## మేమిద్దరం వేరు కాదు.. ఒక్కటే..



### విభేదాల అపోహలపై స్పష్టీకరణ

**ఆత్మకూరు, నవంబరు 19 ప్రభాతవార్త:** ఆత్మకూరులో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మధ్య విభేదాలున్నాయంటూ ఒక అపోహ ప్రచారంలో ఉండగా.. దానిని మంత్రి ఖండించారు. ఎంపీ, మంత్రి వేరు కాదని, ఇద్దరూ ఒకటేనని, ఎలాంటి పొరపొచ్చాలు లేవని వారు స్పష్టం చేశారు. మంత్రి మాట్లాడుతూ.. కొందరు తమపై ఇలా ప్రచారం చేస్తున్నారని, తాము వేరు కాదన్న విషయం మీడియా సాక్షి గా జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా తెలియాలన్నారు. ఎంపీ లేనిదే తాను లేనని, తాను లేనిదే వారు లేరని అన్నారు. తామిద్దరం కలిసే పనిచేస్తామని, కలిసే నడుస్తున్నామన్నారు. ఎప్పుడూ ఆప్యాయంగా ఉం టామని, బయట అపోహలు నమ్మవద్దని వివరించారు. ఇటీవల రెండు కార్యక్రమాల్లో కలవాలని అనుకు న్నా.. కలవలేకపోయామని, ఇప్పుడు తమకు ఆ సమయం దొరికిందన్నారు. జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

## అన్నదాత సుఖీభవ; 2వ విడత నిధులు విడుదల చేసిన కాకర్ల సురేష్



**కలిగిరి, నవంబర్19, ప్రభాతవార్త;** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అన్నదాత సుఖీభవ నిధులను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ బుధవారం విడుదల చేశారు. కలిగిరి మండలం వెలగపాడు సచివాలయం ఆవరణంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కాకర్ల హాజరైనారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలాలకు సంభందించిన 45,275 రైతల ఖాతాలకు రు.31,69,25,000 నిదులను విడుదల చేస్తూ రైతులకు చెక్కును అందజేశారు.ఈందర్భంగా యంఎల్ఏ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అంటేనే రైతుల పక్షపాతి, చంద్రబాబునాయుడు రైతన్న మేలుకోరేవా ్న్నా రు.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన 17నెలల కాలంలో ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టింద న్నారు. మహిళలకోసం దీపం పథకం, అన్నదాతకోసం అన్నదాతసుఖీభవ, శ్రీశక్తి, ఇలా ఎన్నో పథకాలను కేవలం అతితక్కువరోజుల్లో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చి ప్రజలపక్షాన నిలిచిన పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు.అయితే ఉదయగిరి నియోజకవర్గం తాగునీరు సాగునీటికి ఇబ్బంది పడుతుందని రైతులు వర్షాధార పంటలపైనే ఆదార పడాల్సి వస్తుందన్నారు. ఇక్కడనుండి సోమశిల ఉత్తరకాల్వ పోతున్నా ఉత్తరకాల్వనీరు ఈప్రాంతానికి పారక పోవడం గత పాలకుల నిర్లక్ష్యమేనన్నారు.40సంవత్సరాలుగా ఉదయగిరిని పట్టిం చుకున్న వారులేరని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే ఉదయగిరి వెనుకబడిందన్నారు. దీనికి మార్గాలు ఆలోచిస్తున్నామన్నారు. రైతులకుసాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళికలు శిద్దం చేస్తున్నామన్నారు. 5సంవత్సరాలు పాలించిన వైసిపి ప్రభుత్వం ఈ నియోజకవర్గం అభివృద్దికి ఒక్కరూ పాయి కర్చు మపెట్టలేదన్నారు. టిడిపి వచ్చిన 17నెలల్లో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నారు. అనంతరం రాష్ట్ర పంచాయితీ రాజ్ నిదులతో ఏర్పాటు చేసిన వెలగపాడు కొత్తూరు రోడ్డు ప్రారంబోత్సవ కార్యక్రమంలో యంఎల్ఏ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని రామారావు,జనసేన ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జీ కొట్టే వెంకటేశ్వర్లు,టిడిపి మండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి,శిద్దనకొండూరు పిఎసియస్ అధ్యక్షులు మెట్టుకూరి క్రిష్ణజీవిరెడ్డి,సర్పంచిలు వెంకట సుబ్బయ్య, పూసాల వెంగపనాయుడు,ఏపినాపి సర్పంచి,టిడిపి నాయకులు శ్రీనివాసులు నాయుడు,పంచాయితీ రాజ్ డిఇ అగ్రికల్చర్ ఎడిఇ శేషగిరిరావు, ఎఇ జహీర్ ,యంపిడిఓ ప్రత్యూష,ఎపియం సుజాత, మండల ఇన్చార్జీ తాసిల్దారు గిరీష్ ,సిఐ వెంకట నారాయణ ,టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

**- 24 గంటలో రైతుల ఖాతాలో నగదు జమ చేసిన ఘనత ప్రభుత్వానిదే**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి**




**కొడవలూరు, నవంబర్ 19 ప్రభాతవార్త :**అన్నదాతలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ అనుకూల విధానాలను ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే రైతులకు, టిడిపి కార్యకర్తలకు వివరించారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన అమలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్టం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు. ముఖ్యమంత్రి పాలనలో జలాశయాలు నిండి రైతులు సుభిక్షంగా ఉన్నారు. యువనేత ఐటి,విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్ ద్వారా ఊహించిన దానికన్నా ఎక్కువగా దాదాపు 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి తద్వారా రాష్టంలో 16 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. గత ఐదేళ్లలో అస్తవ్యస్తమైన రాష్ట ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి చక్కదిద్దుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు చేసిన హామీల అమలులో భాగంగా 2 వ విడత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16 వేల 938 మంది రైతన్నలకు దాదాపు 11 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. గత రబీ సీజన్ లో అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి 24 గంటలలో హమాలీ చార్జీలతో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. పథకం అమలు సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం కనిపిస్తుంది. దేశానికి అన్నంపెట్టె రైతుకు అండగా వుండాలన్న ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 48 వేల 340 కోట్లు కేటాయించారు. రైతులకు సహాయం భారం కాదు..బాధ్యతగా గుర్తించిన మహోన్నత మానవతావాదిగా ముఖ్యమంత్రి ని అభివర్ణించారు. వ్యవసాయాన్ని లాభదాయకం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే అన్నదాత సుఖీభవ ప్రధాన లక్ష్యమన్నారు. సన్న చిన్నకారు రైతుల కోసమే యూరియా కార్డులు ప్రవేశపెట్టి ఎకరాకు మూడు బస్తాల యూరియా అందచేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికి రెండు సార్లు యూరియా పంపిణి చేశామని త్వరలో 3 వ విడత యూరియా పంపిణి చేయబోతున్నట్టు ఆమె వెల్లడించారు. స్థానిక నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ డబ్బులు జమకాని రైతన్నలకు సహాయ పడవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గండవరం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్,, సొసైటీ డైరెక్టర్లు, శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, బుచ్చి సిఐ శ్రీనివాసులు రెడ్డి,వ్యవసాయ అధికారి అనిత, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, స్థానిక తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, స్థానిక ఎస్సై కోటిరెడ్డి,ఎంపీడీవో సుబ్బారావు,రాష్ట ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల టిడిపి అధ్యక్షులు, ఉదయ కాళేశ్వర స్వామి కార్య నిర్వహణ అధికారిని ఉమా,కరకట మల్లికార్జున్, తువార ప్రవీణ్ కుమార్ , కోవూరు వెంకీ, పంది శ్రీనివాసులు, నక్క రమణయ్య,మాజీ అధ్యక్షులు, టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**ఆధ్యాత్మిక వైభవంతో ఎమ్మెల్యే నివాస ప్రాంగణం**



**కావలి, నవంబర్ 19, ప్రభాతవార్త:** స్వామియే శరణం అయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప మాలధారణతో భక్తులు కావలి ముసునూరు గురు రాఘవేంద్ర కాలనీలోని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి నివాస ప్రాంతం ఆధ్యాత్మిక కాంతుల్లో మునిగి పోయిం ది.కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి ప్రత్యే కంగా ఏర్పాటు చేసి మండపాన్ని కాశీ,శబరిమలై దేవాలయాల శైలిలో కనువిందుగా తీర్చిదిద్దా రు.రం గురంగుల పుష్పాల అలంకరణలు, దీపాలతో ప్రకాశించే మంటపం, దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలు కలిసి ప్రాంగణం మొత్తం దివ్యానుభూతిని పొందడం జరిగింది.భక్తుల రాకతో ఆ ప్రాంతం అయ్యప్ప నామ స్మరణంతో మారు మ్రోగి ఉత్సవ వాతావరణం నెలకొంది.సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పడి పూజలు రాత్రి 11 గంటల వరకు నిరవధికంగా పూజలు కొనసాగాయి.గురు స్వాములు ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించటం కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మికతను సంతరించుకున్నది. శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలుఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకంభక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి వేలాదిమంది మాల ధారణ భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేదగుమాటి మాట్లాడారు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో కావలి నియోజకవర్గ ప్రజలంతా ఆరోగ్యం, సుఖశాంతులు, సంపూర్ణ సుభిక్షంతో ఉండాలని కోరుకోవడం జరిగింది.పడి పూజ అనేది శబరిమలై అయ్యప్పమాలధారి భక్తికి పరమచిహ్నం అని తెలియజేశారు. పదునెట్టంబడి అనేది కేవలం మెట్లు కాదు ప్రతి మెట్టూ ఒక ఆధ్యాత్మిక ప్రమా ణం, ఒక నియమం,మనసు శుద్ధీకరణ. శబరిమలై పూజా సంప్రదాయాల్లో దీనికి ఉన్న ప్రాముఖ్యత అపారమైనదన్నారు.అయ్యప్ప స్వామి పడి పూజ మనలోని అహంకారాన్ని తొలగించి,శరణాగతి భావాన్ని పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## ఇవి రహదారులే.. ప్రయాణించేది ఎలా..?

**తూర్పు పల్లిపాలెంలో ప్రధాన రోడ్ల దుస్థితి**



**కోవూరు, నవంబం19 ప్రభాతవార్త :** ఒకవైపు కూటమి ప్రభుత్వం పల్లెపల్లెలో రోడ్లకు మహర్థశ కల్పిస్తామని నిధులు భారీ స్థాయిలో విడుదల చేస్తామని మంత్రులు ప్రకటిస్తున్నా అందుకు భిన్నంగా గ్రామీణ ప్రాంతాల రోడ్లు నడిచేందుకు సైతం ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఫలితంగా ద్విచక్ర వాహన చోదకులు ఈ రహదారుల గుండా ప్రయాణించాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం చెప్పే దానికి వాస్తవానికి సక్రమంగా లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుస్థితి కోవూరు మండలం తిక్కన నడయాడిన పాటూరు పంచాయతీ నార్తు పల్లిపాలెం ప్రధాన రహదారిలో చోటు చేసుకుంది. నిత్యం ఈ రహదారి గుండా యల్లాయపాలెం నుంచి నార్తు పల్లిపాలెం, పాటూరు మీదుగా నెల్లూరుకు బస్సులు, ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తూనే ఉన్నాయి. గత సంవత్సరాలుగా ఈ రోడ్లపై తట్టెడు మట్టి వేసిన దాఖలాలు లేవు. ప్రజాప్రతినిధులు గతంలో మాటలు చెప్పారే తప్ప వాస్తవంగా పల్లిపాలెం రోడ్ల దుస్థితిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. రాత్రి వేళల్లో ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే వర్షాకాలంలో ద్విచక్రవాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ గుంటల్లో పడి అనేకమంది ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల భారిన పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈరోడ్లపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎమ్మెల్యేగారూ.. దృష్టి పెట్టరా..** పాటూరు పంచాయతీ పల్లిపాడు ప్రధాన రహదారి దుస్థితిలో ఉందని, ఇప్పటికైనా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఈ రహదారిపై దృష్టి సారించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## ఆత్మకూరును అగ్రగామిగా నిలపడమే లక్ష్యం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, నవంబరు19ప్రభాతవార్త:** పట్టణంలో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిపర్యటించారు. అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్డు పను లను స్వయం గా పరిశీలించారు. ఆత్మకూరుకు పూర్వ వైభవం తెచ్చేందుకు , యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మిం చనున్న స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణాన్ని సాప్ అధికారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీ లించారు. మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుఅభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతు న్నామన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లోఉన్న స్పోర్ట్స్ స్టేడియం పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

**ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తులను స్వీకరించిన మంత్రి** ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యాతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజా అభ్యర్థనల పరిష్కార పద్ధతి పరిపాలనకు మూలస్థంభమని , ప్రతి వినతిని అధికారులు అత్యంత గౌరవంగా , బాధ్యతగా తీసుకొని పరిష్కరించేలా , ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఈసందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి వారికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతులు కుటుంబాభివృద్ధికి ప్రభుత్వం చేయూత




**కలువాయి నవంబర్ 19 ప్రభాతవార్త** రాష్టంలో ప్రతి రైతుకుటుంబం అబి వృద్ధి చెందాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేయూత నందిస్తు అన్న దాత సుఖీభవ పిఎం కిస్ పథకం ద్వా రా నగదును అందజేయడం జరుగు తుందని వెంకటిరి శాసనసభ్యులు కు రుగొండ్ల రామకృష్ణ తెలిపారు.కలు వా యిలో అన్నదాత సుఖీభవ,పిఎంకిసాన్ రెండో విడత నిధులు పంపిణి కార్యక్ర మాన్ని బుధవారం కురుగొండ్ల చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా కలువాయి గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురాంరెడ్డి ఆద్వర్యంలో పెద్దఎత్తున బ్యాకు,ట్రాక్టర్ల కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కురుగొండ్ల మాట్లాడుతు అన్నదాత సుఖీభవ రెండో విడత రైతులకు చెల్లింపులో నియెజకర్గ స్దాయిలో 30 వేల 990 మంది రైతులకు 21 కోట్ల నగదును వారి అకౌంట్ నందు జమ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా రాష్టంలో ఎన్నో ఆర్దిక ఇబ్బందులు ఉన్నప్పటికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామిలు నెరవేరుస్తున్నారని అనేక సంక్షే పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం చేయూత నందిస్తుందని కురుగోండ్ల తెలిపారు.ఈకార్యక్రమంలో వెంకటగిరి,పొదలకూరు ఎడిలు అనసూయ,శివనాయక్, కలువాయి కళారాణి, సొసైటీ అధ్యక్షులు జగదల్‌నాయుడు, మండల కూటమి అధ్యక్షులు రఘరామిరెడ్డి,మల్లికార్జుననాయుడు,పెరంకొండ మనుహర్ నియెజకర్గంలోని కూటమి కన్వీనర్లు ,నాయకులు,కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవ వేడుకలు



**కావలి, నవంబర్ 19, ప్రభాతవార్త:** కొండాపురం మండలం, భీమవరప్పాడు గ్రామంలో వెలసియున్న శ్రీకృష్ణ మందిరం మూడవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు విచ్చేసి శ్రీకృష్ణ భగవానుడిని దర్శించుకుని పూజాకార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.భారీగా విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేయటం జరిగింది.ఆలయ నిర్మాణనానికి తనకున్న పొలాన్ని అమ్మి శ్రీకృష్ణ మందిరాన్ని



ఏర్పాటు చేసిన విడవలపాటి వెంకయ్యను అక్కడికి విచ్చేసిన ప్రజలు,భక్తులుఅభినందించడం జరిగింది.కృష్ణ తత్వాన్ని అలవర్చుకొని ఆనందమయ జీవితాన్ని అలవర్చుకోవాలని అక్కడికి విచ్చేసిన భక్తులను, ప్రజలను 95 సంవత్సరాల వెంక య్య కోరారు.